ప్రజాశక్తి
సోమవారం 19 ఫిబ్రవరి 2024
8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా



మహమ్మారిలా...చాప కింద నీరులా...

- ఎన్‌టిఆర్ జిల్లాలో 70 మందికి కుష్టు వ్యాధి నిర్ధారణ
- 50 మందిలో తీవ్ర లక్షణాలు
- 11 వేల అనుమానిత కేసులు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

ఎన్‌టిఆర్ జిల్లాలో కుష్టు వ్యాధి ఆందోళనకరంగా మారింది. చాప కింద నీరులా ఈ మహమ్మారి వ్యాప్తి చెందుతోంది. చిన్న పిల్లలతో సహా యువత, మధ్య వయస్కులు దీని బారిన పడుతున్నారు. ఇటీవల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులు ఉన్నట్లు గుర్తించారు. దాదాపు 11 వేల వరకు అనుమానాస్పద కేసులు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. సుమారు 70 మందికి వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. గతేడాది డిసెంబరు నుంచి 2024 జనవరి వరకు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారుల నేతృత్వంలో నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. దీనిలో ఆందోళనకర అంశాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు 11 వేలు అనుమానాస్పద కేసులు ఉన్నట్లు తేల్చారు. అంతేకాకుండా 70 మంది ఈ మహమ్మారి బారిన పడినట్లు నిర్ధారించారు. వీరిలో ఒకరు ప్రమాదకర దశలో ఉన్నట్లు గుర్తించారు. తొలుత కుష్టు కారకం శరీరంలోకి వెళ్లిన తర్వాత ఆ ప్రభావం నరాలపై పడుతుంది. తొలుత నరాలు డేమేజ్ అవుతాయి. దీంతో బాధితులు స్పర్శను కోల్పోతారు. దీని వల్ల వేడి వస్తువులు పట్టుకున్నా, పదునైన వస్తువులను పట్టుకున్నా వారికి తెలియకుండానే గాయాలు అవుతుంటాయి. ఈ గాయాలు పెరిగే కొద్దీ వేళ్లు లోపలికి కుచించుకొని పోతుంటాయి. ఇదే రకంగా కాళ్లల్లో కూడా జరుగుతుంది. ఎప్పుడైతే చేతులు, కాళ్లు స్పర్శను కోల్పోతారో అప్పుడే వారు అంగవైకల్యానికి దగ్గరవుతారు. ఈ దశలో ప్రస్తుతం ఒకరు ఉన్నట్లు గుర్తించారు. వ్యాధి సోకిన 70 మంది రోగుల్లో 50 మంది మల్టీ బేసిల్లరీ(ఎంబి) దశలోను, మరో 20 మంది బాధితులు పాసీ బేసిల్లరీ స్టేజీలోను (మిగతా 6లో)



ఎస్ఆర్ కళాశాల మేనేజ్‌మెంట్‌కు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న గవర్నర్

సమాజ పురోగతి విద్యతోనే సాధ్యం

ఎస్ఆర్‌జిఇసి రజతోత్సవ వేడుకల్లో గవర్నర్ నజీర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

సమాజం పురోగతి సాధించాలంటే విద్యయే శక్తివంతమైన ఆయుధమని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవ ముగింపు వేడుకలు ముగింపు సభ ఆదివారం జరిగింది. కార్యక్రమాన్ని గవర్నర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సత్యనారాయణ వల్లూరుపల్లి ప్రారంభోపన్యాసం చేయగా కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి అధ్యక్షోపన్యాసం చేశారు. అనంతరం గవర్నర్ ప్రసంగిస్తూ 25 సంవత్సరాల ప్రయాణంలో (మిగతా 6లో)

వాంబేకాలనీ వాసులకు ఇళ్ల రిజస్ట్రేషన్లు చేయాలి

సిపిఎం 24 గంటల నిరసన దీక్షలో బాబూరావు



24 గంటల నిరసన దీక్షలో పాల్గొన్న సిపిఎం నాయకులు, వాంబేకాలనీ వాసులు

ప్రజాశక్తి-అజిత్ సింగ్ నగర్

విజయవాడ వాంబేకాలనీలో ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని, రైల్వే ట్రాక్ వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ స్కూల్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం 24 గంటల నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు పలు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. దీక్షను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, కె.శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నగరంలో వివిధ ప్రాంతాల్లో కాలువ కట్టలపై నివశిస్తున్న పేదలను తొలగించి వాంబేకాలనీలో పునరావాసం కల్పించి 20 సంవత్సరాలు గడిచినా వారికి హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పట్టాల కోసం డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2 నుంచి 4 వేల వరకు డబ్బులు వసూలు చేసి రిజిస్ట్రేషన్ చేయకుండా దాట వేస్తున్నారన్నారు. నివాసాల మధ్య ఉన్న డిస్నీల్యాండ్‌లోని 57 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కబేళా ఏర్పాటు చేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నివాసాల మధ్య కబేళా ఏర్పాటు చేసేందుకు అనుమతులిచ్చారని, విలువైన ప్రభుత్వ స్థలాల్లో వైసిపి కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారని, పేదలకు 50 కిలోమీటర్ల దూరంలో నిర్మానుష్య ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు నగరంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి లేవని చెబుతూ, ప్రైవేటు కంపెనీకి కబేళాకు (మిగతా 6లో)

పామాయిల్ సాగుకు ప్రోత్సాహం

- మామిడి మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన
- తీగజాతి పంటల పందిర్లకు రాయితీపై రాతి స్తంభాలు
- ఉద్యానశాఖ కృష్ణాజిల్లా అధికారి జ్యోతి





ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పామాయిల్ సాగుకు ప్రభుత్వాలు ప్రోత్సాహాలు అందిస్తున్నాయని, ఈ పంట సాగు విస్తీర్ణం కృష్ణాజిల్లాలో క్రమేణా పెరుగుతోందని ఉద్యానశాఖ కృష్ణాజిల్లా అధికారి జె.జ్యోతి తెలిపారు. తీగ జాతి కూరగాయల సాగు పందిర్లకు రాతి స్తంభాలను రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. మామిడిలో సస్యరక్షణ, మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లాలో ఉద్యానవన పంటల సాగుపై ఆమె 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : కృష్ణాజిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం ఎంత ?

2023-24 ఖరీఫ్ సీజన్‌లో 29,280 ఎకరాల్లో, రబీలో 2,120 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. 10,300 ఎకరాల్లో పామాయిల్, 6,950 ఎకరాల్లో మామిడి, 2,500 ఎకరాల్లో పసుపు, 3,500 ఎకరాల్లో అరటి, 150 ఎకరాల్లో పూలతోటలు, 4,600 ఎకరాల్లో కూరగాయల తోటలున్నాయి. మరో 1,280 ఎకరాల్లో కంద, మిర్చి, తమలపాకు తదితర పంటలు సాగవుతున్నాయి.

ప్రశ్న: పంటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహాలు ఉన్నాయా?

పామాయిల్, తీగజాతి రకాల తోటల సాగుకు ప్రభుత్వాలు ప్రోత్సాహాలు ఇస్తున్నాయి. పామాయిల్ తోటల సాగుకు మొక్కలు ఉచితంగా అందించడంతో (మిగతా 6లో)



'నాగార్జున'లో ఫేర్‌వెల్ వేడుకలు

ప్రజాశక్తి - తిరువూరు : స్థానిక నాగార్జున పాఠశాలలో శనివారం రాత్రి ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి. 9వ తరగతి విదార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ రానున్న 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సందేశమిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని వినోద పరిచారు. నాగార్జున విద్యా సంస్థల కరెస్పాండెంట్ వి.నాగేశ్వరరావు విదార్థులకు 10వ తరగతి పరీక్షల ప్రాధాన్యతపై అమూల్యమైన సందేశం ఇచ్చారు. ప్రిన్సిపాల్ కె.నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.సురేష్, కళాశాల డైరెక్టర్స్ కె.శేషగిరిరావు, డి.హనుమంతురావు, టి.సూరిబాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



కీసరలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కంచికచర్ల : కీసర గ్రామంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలు పెంచుతూ, సంక్షేమ పథకాల అమలు తీరును లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వంగా దేశంలోనే ఖ్యాతి గడించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు పరిటాల రాము, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మను దర్శించుకున్న సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో రంగుల మహోత్సవ కార్యక్రమం ముగించుకుని ఆదివారం పెనుగంచిప్రోలు తిరుగు ప్రయాణం అయినా శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని యాత్రికులు దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్, తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ సామినేని ఉదయభాను ప్రత్యేకమైన పూజలు చేసిన అనంతరం, పల్లకీలలో పెనగంచిప్రోలుకు అమ్మవారి సహదేవత విగ్రహాలు బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె.రమేష్ నాయుడు, చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ధర్మకర్తల సభ్యులు, యాత్రికులు పాల్గొన్నారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, నెట్టెం శ్రీ రఘురామ్ అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు అమ్మవారి దేవస్థానం చైర్మన్ జంగాల వాసు, మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవ, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకట నరసింహారావు, నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు గింజపల్లి రమేష్, కాకతీయ సేవ సమితి అధ్యక్షులు ఇంటూరి రంగనాయకులు, ప్రధాన కార్యదర్శి సూరపనేని సుబ్బారావు, కళ్యాణం బ్రదర్స్ మరియు కాకతీయ సేవాసమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కాచవరంలో ఇళ్లపట్టాల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాచవరం గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం ఆన్‌లైన్‌లో లబ్ధిదారులుగా 70 మంది ఎంపికయ్యారు. గతంలో చిలుకూరు గ్రామానికి చెందిన 56 ప్లాట్లు కాచవరం పంచాయతీ పరిధిలో ఎమ్మార్వో సూర్యారావు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఇదే క్రమంలో గ్రామ సర్పంచ్ దండుబోయిన రాజేంద్రప్రసాద్ చొరవతో 70 మంది లబ్ధిదారులకు స్థలాల్ని అందించే క్రమంలో సుమారు రెండు ఎకరాల భూమిని తన సొంత ఖర్చులతో ప్రభుత్వ భూమిని చదును చేసినప్పటికీ అప్పటి ఎమ్మార్వో సూర్యరావు ఆ స్థలం కోర్టు పరిధిలో ఉన్నందున ఇళ్ల పట్టాలు అందించలేమని తెలిపారు. దీంతో ఆనాటి నుండి నేటి వరకు లబ్ధిదారులు పట్టాల కోసం ఎదురుచూస్తున్నారని సర్పంచ్ తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలంలోనే 2002లో గ్రీన్‌స్టార్ రియల్ ఎస్టేట్ వారికి లేఔట్ ఇచ్చారని ఇది ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. పేదల సంక్షేమం కోసం పేదవారందరికీ గూడుని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వంలో నేటికీ కాచవరం గ్రామంలో 70 మంది ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని సర్పంచ్ చెబుతున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జగనన్న ఇళ్ల పట్టాలు అందించి పేదల పక్షపాతిగా నిలిచిన జగనన్న లక్ష్యాన్ని తూట్లు పడకుండా చూడాలని కోరుతున్నారు.

21న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అయాన్ ఐ హాస్పిటల్ అధ్వర్యంలో నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఈ నెల 21 వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని హాస్పిటల్ గౌరవ అధ్యక్షులు వావిలాల రజనీ కాంత్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుందని అన్నారు . పోస్టల్ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు, ఏజెంట్లు వినియోగించుకోవాలని తెలిపారు. అన్ని రకాలైన దష్టి లోపాల సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది చే వైద్యం అందిస్తారని తెలిపారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందిస్తారని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా కుల మత రాజకీయ పార్టీలకతీతంగా అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పెన్షన్లు, అమ్మఒడి, విద్యాదీవెన, వైయస్ఆర్ చేయూత, ఆసరా,వంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికేదక్కిందని తిరువూరు నియోజవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ పేర్కొన్నారు. ఆదివారం ఎ. కొండూరు అడ్డరోడ్డు సమీపంలోని పాలేటి నాగేశ్వరరావు మ్యాంగో మార్కెట్ యార్డ్‌లో జడ్పిటిసి భూక్యా గనియా అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో స్వామిదాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన పట్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. సీ.ఎం జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ మండలంలో కిడ్నీ సమస్య ఎక్కువగా ఉన్నందున ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రీ నుండి కష్ణా జలాలను రప్పించి కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి కషి చేస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ఇప్పటికివరకు 2లక్షల 60 వేల కోట్లు జమ అయ్యాయని తెలిపారు. గంపలగూడెం మండలం తోటమూల– వినగడప గ్రామాల మధ్య కట్టలేరు బ్రిడ్జ్ నిర్మాణానికి విజయవాడ ఎంపీ కేసినేని శ్రీనివాస్ (నానితో) కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. మాజీ జెడ్పి చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గ వైసీపీకి కంచుకోటగా ఉందని, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి జన సైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు, వైసిపి రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, వైస్ ఎంపీపీలు, గుంటక శివారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోటారు వాహన చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి షేక్ రియాజ్

ప్రజాశక్తి- నందిగామ : మోటారు వాహనాలు చట్టాలు పట్ల ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నందిగామ మండలం మునగచర్ల పిఎస్‌సి బోస్ డ్రైవింగ్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి షేక్ రియాజ్ మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. మోటారు వాహనాల చట్టం పట్ల అవగాహన ఉండాలని కోరారు. న్యాయవాదులు బొందలపాటి రామకష్ణ, మౌలేశ్వరరావు, జి. వెంకటరత్నం, సైదా, దాదా, హుస్సేన్, బాస్కరరావు, కిరణ్, రంగారావు, కిషోర్,టి కోటేశ్వరరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం



జగ్గయ్యపేటలో జనసేన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని కోదాడ రోడ్డులో గల ఏఎస్ అర్ కాంప్లెక్స్‌లో జనసేన పార్టీ నూతన హంగులతో నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆదివారం జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్, నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చినబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరుపార్టీల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన, టిడిపిల సమన్వయంతో ముందుకెళ్తున్నాయని, రానున్నది ఉమ్మడి ప్రభుత్వమే అని తెలిపారు. అనంతరం బండ్రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో వత్సవాయి మండలం నుంచి పెద్దఎత్తున జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బోలియాశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ, రామిశెట్టి తిరుమలాదేవి, పట్టణ తెలుగుదేశం పార్టీ వార్డు కౌన్సిలర్స్ నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు వేదులాపురి సైదా, కర్ల.జోజి, తుడుము శైలజ, ప్రియా ఈమని కిషోర్, షౌకత్ ఆలీ, మురళీకష్ణ, తులసి బ్రహ్మం, తునికిపాటి శివ, రేగండ్ల వెంకట రామయ్య, ప్రవీణ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. తిరువూరు రాజుపేటలో ఉయ్యూరు శంకరరావు బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయటమే కాకుండా అభివృద్ధి చేయక సర్వనాశనం చేసిందన్నారు.



వేదాద్రిలో జబర్దస్త్ కమెడియన్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి శ్రీ యోగనంద లక్ష్మి నరసింహ స్వామిని ఆదివారం జబర్దస్త్ టీమ్ కమెడియన్ రాకింగ్ రాకేష్, జోర్దార్ సుజాత దంపతులు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వారికి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వడ్డెర్లకు ప్రాధాన్యతనిచ్చే వారికే తమ మద్దతు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: దశాబ్దాలుగా కేవలం ఓటుబ్యాంకుగా మిగిలిపోయిన వడ్డెర్లకు ఈసారి ఎన్నికల్లో ఎవరైతే సముచిత స్థానం కల్పించి సీట్లు ఇస్తారో వారికే తమ సామాజిక వర్గ ఓట్లు వేస్తామని వడ్డెర జెఎసి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేముల సుబ్బారావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి తమ వడ్డెర్ల కులం అన్యాయానికి గురవుతుందని, రానున్న ఎన్నికల్లో తమ కులానికి తగిన ప్రాతినిధ్యం ఇచ్చి సీట్లు ఇచ్చిన వారికి రాష్ట్ర వ్యాప్తంగా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, సోమయ్య, నరసయ్య, వెంకటేశ్వర్లు, సత్యం పాల్గొన్నారు.



రైస్‌మిల్లు ప్రారంభం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో అల్లు చెన్నారెడ్డి రైస్‌మిల్లు నల్లగట్ల స్వామి దాసు, సుధారాణి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లి వనజాక్షి రాజేష్ దంపతులు, అల్లు గణపతి రెడ్డి, నెక్కలపు కుటుంబరావు, ఓలేటి దుర్గారావు, తానంకి రాంబాబు, నరసాపురం వైసిపి నాయకులు కాసర చెన్నారెడ్డి, అశోక్, మిద్దె నాగమయ్య, పసుపులేటి రాంబాబు, పజ్జూరి చెన్నారావు, గోదా శ్రీను, వైసిపి అభిమానులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

20న చలో విజయవాడ జయప్రదం చేయాలి: జెఎసి

ప్రజాశక్తి - విసన్నపేట : 20న చలో విజయవాడలో పాల్గొని తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేయాలని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ విస్సన్నపేట మండల నాయకులు రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు.ఉద్యోగ సమస్యలపై రాష్ట్ర జేఏసీ నాయకత్వం పిలుపు మేరకు రావలసిన బకాయిలు జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ నుండి ఓపీఎస్‌లకు మార్చేందుకు, జీతభత్యంలో 1న పడేలా చర్యలు తీసుకోవాలని ప్రకటనలో కోరారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సిఐ ఎం.సత్యనారాయణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు లా అండ్ ఆర్డర్ సస్పెక్ట్ షీటర్స్, క్రైమ్ హాస్పిటల్‌కు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారు నిబంధనలకు విరుద్ధంగా నేరాలకు పాల్పడినా, ఎలాంటి ఇబ్బందులు కలి గించిన వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు పెడ తామని, నగర బహిష్కరణ విధిస్తామని, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

బెదిరించినా సమిష్టిగా సాధించుకున్నాం

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ



మాట్లాడుతున్న సుబ్బరావమ్మ



హాజరైన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : జాతీయస్థాయిలో అంగన్వాడీల పోరాటాల్లో ఆంధ్ర రాష్ట్రం రెండో స్థానంలో ఉందని, మొండిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి కోర్కెలు సాధించు కున్నామని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. ఆదివారం ఉంగుటూరు మండలం పద్దావుటపల్లి లో జరిగిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బారావమ్మ మాట్లాడుతూ 42 రోజులు జరిగిన సమ్మె అనేక అనుభవాలు నేర్చుకోవాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా సమ్మె కొనసాగించామని, షోకాజ్ నోటీసులు లాంటి బెదిరింపులు ఎదిరించి మన కోర్కెలు సాధించుకున్నాన్నారు. రిటైర్మెంట్ సొమ్ము రెట్టింపు, టిఎ, మట్టి ఖర్చులు పెంపు, గ్రాట్యుటీ,వేతన పెంపు హామీ, సమ్మె కాలపు వేతనాలు, సమ్మె నేపథ్యంలో మన పై పెట్టిన కేసులను ఉపసంహరణ లాంటి హామీలను లిఖిత పూర్వకంగా తీసుకున్నామని, ఇది మన విజయం అన్నారు. జిల్లా కార్యదర్శి రమాదేవి, సిఐటియు జిల్లా అద్యక్షులు సిహెచ్ రవి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వం రావు, సిఐటియు నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, బేత శ్రీనివాసరావు,కె రామరాజు,బి మరియదాసు, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు రమాదేవి, రజని, సత్యవతి,సాంబ, ఎం రమాదేవి, నాగలక్ష్మి,భాగ్యం, శాంతి, హిమకుమారి తదితరులు పాల్గొన్నారు.

వేకనూరులో వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో శనివారం రాత్రి వరికుప్ప దగ్ధమైన సంఘటన సంచలన సష్టించింది. గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రెటరీ రాజనాల శివనాగ పనింద్ర కు చెందిన ఎకరంలోని పంట పొలం లో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వరికుప్పకు నిప్పు పెట్టారు. కొద్ది కాలంగా ఆ స్థలాన్ని దేవాలయానికి ఇవ్వాలని శివ నాగ పనింద్ర ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి దారుణానికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పనింద్ర డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం శివ నాగ ఫణేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.రమేష్ తెలిపారు

బ్యానర్ చించివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: కొందరు వ్యక్తులు కావాలనే టీడీపీ బ్యానర్ చించివేసి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటివి సహించేదిలేదని టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు హెచ్చరించారు. బాపులపాడు మండలం వేలేరు రోడ్డు జాతీయ రహదారి వద్ద తెలుగు యూత్ ఏర్పాటు చేసిన సంసిద్ధం బ్యానర్ను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. మండల అధ్యక్షుడు దయ్యాల నాగేశ్వరరావు చెంచివేసిన బ్యానర్ను పరిశీలించి హనుమాన్‌జంక్షన్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యానర్ను ధ్వంసం చేసిన వారిని తక్షణం అరెస్ట్ చేయాలని అయన డిమాండ్ చేశారు. ఎస్సై ఏడీఎల్ జనార్దన్, ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.



టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. కతవురం బూత్ ఇంచార్జ కంచర్ల ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ నాయకులు వడ్లమూడి దేశపతి , మల్లిపెద్ది సుబ్రమణ్యం చౌదరి , ఈడే కిష్టారావు , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

51 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వి. ఆర్.కె.నగర్ ఆధ్వర్యాన ఉచిత నేత్ర శిబిరం చల్లపల్లిలో నర్రా రమాదేవి , సాయిబాబు లయన్స్ మల్టీ పర్పస్ సర్వీసు సెంటర్, కోమలానగర్‌లో నిర్వహించారు. ఈ శిబిరం లో 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 14 మందిని ఆపరేషన్ నిమిత్తం గూడూరు నేత్ర నేత్రాలయకు పంపించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ రాయపాటి రాధాకష్ణ ,కోశాధికారి లయన్ నర్రా సాయిబాబు, లయన్ మిక్కిలినేని మధు,లయన్ కె.సుధాకర రావు పాల్గొన్నారు.



ఖోఖో పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-గుడివాడ : ఈనెల 24వ తేది నుండి 26వ తేదీ వరకు సామర్లకోట ప్రభుత్వ కళాశాలలో జరిగే అంతర్ జిల్లాల ఖో-ఖో పోటీలకు క్రీడాకారలను ఎంపిక చేసినట్లు ఉమ్మడి కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘ అధ్యక్షా, కార్యదర్శులు మడక ప్రసాద్, మద్దినేని సత్యప్రసాద్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్‌పిఎస్ మున్సిపల్ హైస్కూలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘ ఆధ్వర్యంలో మహిళల, పురుషుల జట్లు ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఖో-ఖో సంఘం అధ్యక్షా, కార్యదర్శులు మాట్లాడుతూ ఈ ఎంపికలో సుమారు 90 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ ఎంపికలను జి.రాంబాబు, ఎన్.సుదీర్, కె.అనురాధ, డి.రాజ్‌కుమార్‌లు నిర్వహణ కమిటిగా వ్యవహరించారు.



ఖో-ఖో ఎంపికలో పాల్గొన్న క్రీడాకారులు

మహిళల జట్టు : కె.కుమారి, టి.ఝాన్సీరాణి, కె.చైతన్య, అఖిల, ఎం.దుర్గభవాని, బి.మౌనిక, బి.నాగసుశీల, జి.దీప్తి, ఎ.దేవి, టి.జ్యోతి, హురున్నీసా, ఎం.లావణ్య, బి.శివస్వప్న, ఎన్.ధనలక్ష్మి, జి.అనిత. స్టాండ్ బైలు డి.చరితశ్రీ, కె.ఊర్థ్వ, అభిజలు,

పురుషుల జట్టు : కె.కొండలరావు, బి.వినయ్, టి.తిమోతి, సి.హెచ్ అజయ్‌కుమార్, జి.హస్మల్, సి.హెచ్ గణేష్, రాకేష్, జె.నాగశేషు, డి. షణ్ముఖశ్రీనివాస్, ఆసిఫ్‌ఖాన్, కె.జగదీష్, కె.జయ సూర్యతేజ, పి.అభిషేకం, డి.దుర్గాప్రసాద్, సి.హెచ్ రేవంత్‌కుమార్. స్టాండ్ బైలు యు.నాగరాజు, గణేష్ నాయుడు, భరత్‌కుమార్‌లు పోటిలలో పాల్గొటారని మడక, మద్దినేనిలు తెలిపారు.

నైపుణ్యాన్ని వెలికితీయడమే అకడమిక్ ఎక్స్పో ఉద్దేశం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: : విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి స్టేజ్ఫీయర్ పోయేలా వారిని ప్రోత్సహించేందుకే అకడమిక్ ఎక్స్పో నిర్వహించడంలోని ముఖ్య ఉద్దేశమని ఈడా ప్రతినిధి అభిశాంత్ అన్నారు. బాపులపాడు మండలం అరుగొలను గ్రామంలో ఆదివారం ఈడా ఆధ్వర్యంలో సిద్ధార్థ విద్యాలయ సహకారంతో అకడమిక్ ఎక్స్పో నిర్వహించారు. తల్లిదండ్రుల అభిప్రాయాలను పిల్లలపై రుద్దకుం డా వారి ఆలోచన, అభిప్రాయాలను స్వతంత్రంగా వ్యక్తపరచేలా పాజిటివ్ పేరెంటింగ్ విధానంలో పెంచాలని అభిశాంత్ తల్లిదండ్రులకు సూచించారు. వివిధ సామాజిక, విద్యా సంబంధిత విషయాలపై ప్రైమరీ స్కూల్ చిన్నారుల వేషధారణ, ఆహారపదార్థాల్లో మంచిచెడు (జంక్ ఫుడ్, హెల్దీవుడ్)లు వివరించేలా చిరునాటికలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిద్ధార్ధ విద్యాలయ కరస్పాండెంట్ కోనేరు సురేష్బాబు, భవలక్ష్మి, శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





బహుమతులు అందిస్తున్న సర్పంచ్ కృష్ణకుమారి

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : పేద విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు కావాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. శనివారం రాత్రి చల్లపల్లి ఎస్ఆర్‌వైఎస్‌పీ హైస్కూలు 92వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చల్లపల్లి సర్పంచ్ కష్ణకుమారి విద్యా, క్రీడా విషయక ప్రతిభావంతులకు బహు మతులు అందచేశారు. ఎంఈఓ జీ.ఎన్.బీ గోపాల్, ఎంఈఓ-2 పీ.వెంకటేశ్వరరావు, అరజా వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం ఎస్.సుదర్శన ప్రసాద్, ఇంచార్జ్ టీ.ఆర్.వీ.ఎల్. వరప్రసాద్, పురిటిగడ్డ జడ్పీ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేబీఎన్ శర్మ పాల్గొన్నారు.

28 వరకు ఉపాధి హామీ గ్రామసభలు



ప్రజాశక్తి-ఉంగుటూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ సోషల్ ఆడిట్ మండలంలోని గ్రామాలలో ఈ నెల 18 నుండి 28 వరకు గ్రామ సభలు జరుగుతాయని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగే సభలలో తమ సందేహాలను నివత్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఎపిఓ టి వినీలా అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన వినీలా ఫిబ్రవరి 18,19,20 తేదీలలో నందమూరు, నారయ్య అప్పారావు పేట, తేలప్రోలు, పొట్టిపాడు , గారపాడు, మానికొండ ,21,22 తేదీలలో వేమండ, ముక్కపాడు, పద్దావుటపల్లి ,పొణుకుమాడు, ఆత్కూరు, 24,25 తేదీలలో ఆముదాలపల్లి, తరిగొప్పల, లంకపల్లి అగ్రహారం, కొయ్య గూరపాడు, చాగంటిపాడు, 25,27 తేదీలలో వెల్దిపాడు , వెన్నూతల, ఉంగుటూరు , ఇందుపల్లి, ఎలుకపాడు, బొకినాల , నాగవరప్పాడు, 22,23 తేదీలలో వేంపాడు, 27,28 మధిరపాడు, తుట్టగుంట, చికినాల గ్రామాలలో జరుగుతాయన్నారు. ఎం నాగరాజు , జి కళ్యాణ్ కుమార్, ఎన్ గోపి ఎం సాగర్ బాబు, పిట్టా రమేష్,టి నాగరాజు తదితరులు ఆద్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

వాదోపవాదాలతో ముగిసిన అఖిలపక్ష సమావేశం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలో యూనియన్ బ్యాంక్ నిర్మించ తలపెట్టిన డా. పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యంపై ఆదివారం స్థానిక వివేకానంద మందిరంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం రసాభాసాగా మారింది. సమావేశానికి హాజరైన అధికార వైసీపీ నేతలు స్మారక భవన నిర్మాణ సాధన కమిటీ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కావాలనే తమ ప్రభుత్వాన్ని అల్లరి చేస్తున్నారంటూ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, వైసీపీ కార్పొరేటర్ మేకల సుబ్బన్న సాధన కమిటీ ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయపేక్షతో సాధన కమిటీ ప్రతినిధులు వ్యవహ రిస్తున్నారంటూ ఆరోపించారు. పట్టాభి సీతారామయ్య జీవిత విశేషాలతో ముద్రించిన కరపత్రాలను సమావేశంలో చించి వేశారు. వైసీపీ నేతల చర్యలను జనసేన నాయకులు కొట్టె వెంకట్రావ్, మాదివాడ రాము తీవ్రంగా ఖండించారు. స్మారక భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రెండు ఎకరాల స్థలం కేటాయించినా నిర్మాణానికి కౌన్సిల్ లో అనుమతులు ఇవ్వకపోవడాన్ని కారణం ఏమి టంటూ జనసేన నేతలు ప్రశ్నించారు. వాదోపవాదాలు, వాగ్వివాదాలతో అఖిలపక్ష సమావేశాన్ని ముగించారు. అయితే అధికార పార్టీ నాయకులు చర్యలను అఖిల పక్ష పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు.





రోగుల సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

జెవివి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞానవేదిక (జెవివి) ఆధ్వర్యంలో తిరువూరు నాగార్జున పాఠశాలలో ఆదివారం నిర్వహించిన బిపి, షుగర్, ఫిట్స్ రోగుల రెగ్యులర్ వైద్య శిబిరానికి 1000 మంది హాజరయ్యారు. గత 10 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి వచ్చే రోగులకు జెవివి వాలంటీర్ల సేవ మరువలేనిదని పలువురు అన్నారు. మందులు క్రమం తప్పకుండా వాడటంతో పాటు, ఆహార నియమాలు పాటిస్తేనే బిపి, షుగర్ నియంత్రణలో ఉంటాయని డాక్టర్లు రోగులకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తాళ్ళూరి రామకోటేశ్వరావు, రాజేశ్వరి, లక్ష్మణరావు, నరేంద్ర, భవాని, శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు, జనవిజ్ఞాన వేదిక వాలంటీర్లు పాల్గొన్నారు.



స్థానికులకు పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఆసిఫ్, మేయర్ భాగ్యలక్ష్మి

48వ డివిజన్‌లో ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 48వ డివిజన్ కొండ ప్రాంతంలో వైసిపి పశ్చిమ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి, వైసీపీ డివిజన్ ఇన్‌ఛార్జి అత్తులూరి పెదబాబు, డివిజన్ అధ్యక్షులు పిళ్ళా సూరిబాబు (జగ్గు), తొత్తడి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.గడప గడపకు ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజా సమస్యలు తీర్చడానికి మార్గాలు చెబుతూ అధికారులను సమస్యలు తీర్చాలని ఆసిఫ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల రాష్ట్రచైర్మన్లు, రాష్ట్ర డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

'అవ్వతాతలకు వందనం'

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ కాకతీయ - అపోలో విద్యాసంస్థలలో ఆదివారం గ్రాండ్ పేరెంట్స్ డే, మాతృ వందనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయవాడ ప్రముఖ న్యాయవాది హజరత్తయ్య గుప్తా, లయన్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శాంతి పాల్గొన్నారు. జీవితం చరమాంకంలో ప్రతి ఒక్కరూ చవిచూసేది వద్ధాప్యం. ఆ వద్ధాప్యంలో మన -అనుకున్న వారి ప్రేమలు కరువు అవుతున్న రోజుల్లో అమ్మమ్మ తాతయ్య, నాయనమ్మ తాతయ్య, వారి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలని వక్తలు పేర్కొన్నారు. స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థు లకు, బహుమతులను వారి వారి అమ్మ మ్మ నాయనమ్మ తాతయ్యల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భం గా పాఠశాల చైర్మన్ కాపా రవీంద్ర నాథ్ మాట్లాడుతూ మాన వతా విలువలు మరుగున పడుతున్న ఈ తరుణంలో 8 సంవత్స రాలుగా, ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం ఆనం దంగా ఉందన్నారు.



తల్లి దండ్రులకు నమస్కారము చేస్తున్న విద్యార్థులు

రాజకీయాల్లో యువత భాగస్వామ్యంపై సదస్సు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : నిరుద్యోగ సమస్యలపై పోరాడేందుకు సిపిఎం ఎప్పుడూ అండగా ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ఆదివారం యువత ఎదుర్కొంటున్న సమస్యలు - రాజకీయాల్లో యువత భాగస్వామ్యం'పై డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా బాబూరావు మాట్లాడారు. నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు యువతరం ముందుకు రావాలని, పోరాటాల ద్వారానే అనేక సమస్యలు పరిష్కరించామని నిరుద్యోగం కూడా సాధించుకోవాలంటే యువత ముందుకు రావాలని నిరుద్యోగం పోవాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారాలని అన్నారు. నరేంద్ర మోడీ నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదని రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయని కొంతమంది నాయకులు ఎలక్షన్ దగ్గరకు రావడంతో యువతను ఆకర్షించే పనులు హడావుడి చేస్తున్నారని అన్నారు. శాసనసభ్యులు పోటీ



మాట్లాడుతున్న బాబూరావు

చేయాలంటే 50 లక్షలు ఖర్చు చేయాలని అదే ఎంపీ చేయాలంటే కోటి 50 లక్షలు వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని పట్టించుకోలేదని వైసీపీ ప్రభుత్వం యువతను పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ నాగేశ్వరరావు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ మహోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి శ్రీమల్లేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నూతన ధ్వజస్తంభ సహిత స్వర్ణశిఖర కుంభాభిషేక మహోత్సవం ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజైన ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 3 వరకు వివిధ వైదిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ దంపతులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, విశేష దాత సంగా నరసింహారావు దంపతులు, కార్యనిర్వాహనాధికారి కె.ఎస్.రామారావు దంపతులు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్



శివాలయంలో నూతన ధ్వజస్తంభ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

శాసనసభ్యులు మల్లాది విష్ణు, మేయర్ భాగ్యలక్ష్మి, ధర్మ కర్తల మండలి సభ్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి వ్యాధులు రాకుండా నివారించవలసిన కీలక బాధ్యత అధికారులదేనని జోనల్ మలేరియా అధికారి సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా మలేరియా అధికారి వారి కార్యాలయంలో ఆదివారం జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా మలేరియా అధికారులతో, సబ్ యూనిట్ అధికారులతో హెల్త్ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జ్వర లక్షణాలు కనిపిస్తే స్లైడ్‌పై రక్త నమూనా సేకరించి పరీక్షలు నిర్వహించాలని, సంబంధిత రిపోర్టును సబ్ యూనిట్ అధికారి ద్వారా, జిల్లా మలేరియా అధికారి దష్టికి తీసుకురావాలని సూచించారు. రోగికి చికిత్స అందించాలని, వ్యాధి నిర్ధారణ జరుపబడిన వ్యక్తి నివాసిత ప్రాంతంలో. ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని దోమల నిర్మూలన కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్టీఆర్



మాట్లాడుతున్న జోనల్ మలేరియా అధికారి సుబ్రహ్మణ్యేశ్వరి

జిల్లాలో దోమల నిర్మూలన కోసం జరుగుతున్న నివారణ చర్యలు గురించి సంబంధిత సబ్ యూనిట్ అధికారుల ద్వారా తెలుసుకొని తగు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీ బాబు, అసిస్టెంట్ మలేరియా అధికారి సూర్యనాయక్, ఎన్టీఆర్ జిల్లా సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

'పోక్సో' కేసుల్లో సత్వర పరిష్కారం

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మజ్జి బబిత

విజయవాడ : బాలలపై నేరాలకు పాల్పడిన కేసుల్లో న్యాయ, పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో పనిచేసి బాలలపై జరిగే లైంగిక నేరాలలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మజ్జి బబిత కోరారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సిఆర్ఏఎఫ్' ఆధ్వర్యంలో విజయవాడలో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి కన్సల్టేషన్ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏపీ బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, ఎపిఎఫ్ఎస్ఎల్ జాయింట్ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు, ఎపిఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ.పి.ఫణిభూషణ్, ఎపిఎస్ఎల్ఎస్ఎ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హెచ్.అమర రంగేశ్వరరావు, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ పి.ఫ్రాన్సిస్ తంబి, ఎసిపి డాక్టర్ స్రవంతి రాయ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ జి.ప్రమీల రాణి, దిశ డిఎస్‌పి సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు. బబిత మాట్లాడుతూ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్స్ యాక్ట్ (పోక్సో) -2012 చట్టంపై రాష్ట్రస్థాయి కన్సల్టేషన్ నిర్వహించేందుకు ప్రోత్సహించిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ ఏవీ శేషసాయికి ధన్యవాదాలు తెలిపారు. లైంగిక నేరాల నుంచి పిల్లలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



మాట్లాడుతున్న బబిత

అనంతరం ఏపీ బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, ఏపీఎఫ్ఎస్ఎల్ జాయింట్ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సెల్ ఫోన్స్, మెయిల్స్ కు వచ్చే అపరిచిత మెసేజ్ లను పూర్తిగా చదవకుండా స్పందించకూడదని.. నిర్లక్ష్యంగా ఉంటే వ్యక్తిగత సమాచారం నిమిషాల్లోనే చోరీకి గురవుతుందన్నారు. ఏపీఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఫణిభూషణ్, వన్ స్టాప్ సెంటర్ అధికారిణి శైలజ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థల కార్యదర్శులు, పిల్లల సంక్షేమ కమిటీ సభ్యులు, దిశ పోలీస్ అధికారులు, పోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, వివిధ జిల్లాల లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, వన్‌స్టాప్ సెంటర్ అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

యువజన నేతగా ఆనంద్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యువత పాత్ర కీలకం కావడంతో జిల్లా వ్యాప్తంగా యువజన విభాగం నియామకాలు చేపట్టింది. ఇప్పటివరకు ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ యువజన విభాగం నేతగా కొనసాగిన ఆనంద్ కు పార్టీ అధిష్టానం జిల్లా పదవి కట్టబెట్టింది. వైసిపి వీర విధేయుడుగా అనతికాలంలో గుర్తింపు సాధించిన యువ నాయకుడు మడుపల్లి ఆనంద్‌కుమార్‌కు సముచిత స్థానం దక్కింది. మైలవరం నియోజకవర్గం వైసిపి యువజన విభాగంలో కీలకపాత్ర పోషించిన మడుపల్లి ఆనంద్‌కుమార్‌కు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించింది. మైలవరం నియోజకవర్గం వైసిపిలో కీలకంగా పనిచేసిన మడుపల్లి ఆనంద్‌కుమార్‌కు జిల్లా ఉపాధ్యక్షుడు పదవి దక్కడంతో పలువురు సీనియర్ వైసిపి నేతలు ఆనంద్‌ను అభినందించారు.

పవిత్ర సంగమం వద్ద గుర్తుతెలియని మృత దేహం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం ప్రాంతంలో మృతదేహం కలకలం రేపింది. కృష్ణానది మధ్యలో ఎస్‌డిఆర్ ఎఫ్ బలగాలు మృతదేహాన్ని గుర్తించారు. వివరాలు తెలియలేదు. ఇబ్రహీంపట్నం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం, గ్రామం ఫెర్రీ ఘాట్‌లో సుమారు 55 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఒక వ్యక్తి యొక్క మృతదేహం ఉన్నట్లు ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం అందింది. మృతునికి బ్లూ కలర్ ప్యాంట్, బ్లూ నిలువు, సన్నని అడ్డ గీతలు కలిగిన గ్రే కలర్ చొక్కా ధరించి ఉన్నట్లు, అతనికి బట్టతల, జుట్టు తెలుపు రంగులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ యు.పాపారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

ముగిసిన వార్షిక పరీక్షలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : హజ్రత్ సయ్యద్ షాబుఖారి మదర్సా వార్షిక పరీక్షలు ఆదివారం ముగిశాయి. రాష్ట అహలే సున్నతుల్ జమాత్ కార్యదర్శి మౌలనా అఫ్సరుల్ జమా పర్యవేక్షణలో ఖురాన్ పఠనం, ఇస్లాం సంప్రదాయం విద్యాను పరీక్షలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా అల్తాఫ్ బాబా అధ్వర్యంలో హజ్రత్ సయ్యద్ షాబుఖారి మదర్సా నిర్వహిస్తున్నారు. సుమారు 50 మంది పిల్లలు ఇక్కడ ఇస్లాం సంప్రదాయ విద్యను అభ్యసిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి సైతం ఇక్కడి విద్యను అభ్యసించడానికి వస్తారు. వారికి నివాసం బట్టలు ఇక్కడే అందజేస్తారు. పరీక్షలను పర్యవేక్షించిన అఫ్సరుల్ జమాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదర్స అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం


ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామంలో ఆదివారం కేశినేని ఫౌండేషన్ చైర్మన్, టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య టిడిపి నేతల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, అధికార పార్టీ నేతల అరాచకాలు, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న విధ్వంసకర పరిస్థితులు, వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను, రానున్న ఎన్నికలను అత్యంత కీలకంగా ఎదుర్కొనటం తదితర అంశాలపై చర్చించారు. టిడిపి నందిగామ మండల అద్యక్షుడు వీరంకి వీరాస్వామి, నెల కుదిటి నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

పైసలివ్వకపోతే పెండింగే...


గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇంటికి విద్యుత్ మీటర్ బిగించని దృశ్యం

• జగనన్న కాలనీల్లో విద్యుత్ మీటర్ల బిగింపులో అధికారుల చేతివాటం

ప్రజాశక్తి పెడన : జగనన్న కాలనీల పేరుతో నిర్మిస్తున్న గహాలకు విద్యుత్ సౌకర్యాలు కల్పించడంలో అధికారులకు, గుత్తేదారుల అమ్యామ్యాలకు అడ్డు, అదుపు లేకుండా పోతుంది. వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్నా పర్వాలేదు అన్న చందంగా ఆయా శాఖల అధికారులు, కాంట్రాక్టర్ల పరిస్థితి తయారయింది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలన్న దఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం లబ్ధిదారులను జలగల రూపంలో పట్టిపీడిస్తున్నారు. వివరాల్లో వెళితే పట్టణ పరిధిలో ఉన్న పైడమ్మ కొత్త కాలనీ అలాగే పల్లోటి పబ్లిక్ స్కూల్ వెనకవైపు ఉన్న రెండు కాలనీలో అధికారులు రికార్డుల ప్రకారం 2141 మంది లబ్ధిదారులకు నీవేశన స్థలాలుగా కేటాయించారు. వీటిల్లో ఇప్పటికే 800 పైగా స్లాబులు వేసి గహ నిర్మాణాలు పూర్తి చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టి స్లాబు వేసిన తర్వాతే ఆ గహానికి విద్యుత్ కనెక్షన్ బిగించాలి. అయితే ఆచరణలో మాత్రం ఇందుకు భిన్నంగా స్లాబు వెయ్యకున్నప్పటికీ మీటర్లు బిగించడం సంబంధిత సిబ్బంది, గుత్తేదారునికి, అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. పైసలిస్తే చాలు నిబంధనలను నిబందనలు పక్కనబెట్టి పనిచేస్తారు. అడిగినంత సొమ్ము ఇవ్వకపోతే బిగించిన తర్వాత మీటర్ను కూడా తీసుకెళ్లడం విద్యుత్ శాఖ సిబ్బందికి పరిపాటిక మారింది.



అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యమా

ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఆయా కాలనీలలో విద్యుత్ మీటర్లు బిగించేందుకు గుత్తేదారులకు అప్పగించింది. అయితే అదునుగా భావించి అధికారులు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. గహ నిర్మాణం పూర్తయి, ప్లాస్టింగులు చేసిన సరే అధికారులకు మామూలు ఇవ్వకపోతే మీటర్లు బిగించడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. అయితే చేయి తడిపిన లబ్ధిదారులకు మాత్రం స్లాబ్ వేయకపోయినా మీటర్లు బిగించే దుస్థితి నెలకొంది. అడిగినంత ముట్ట చెప్పకపోతే మీటర్లు బిగించిన మరుసటి రోజుని ఏవేవో సాకులు చెప్పి వాటిని తీసుకెళ్లి పోతున్నారని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.


స్లాబ్ వేయకుండానే విద్యుత్ మీటర్ బిగించిన వైనం

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక సంత రోడ్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి 71వ బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ నుండి 24 వరకు అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు. 19వ తేదీ సోమవారం 10 గంటలకు స్వామివారిని పెళ్లి కుమారుని చేయుట, సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణము కార్యక్రమంలో పొట్లూరి సత్యనారా యణ, జ్యోతి దంపతులు పాల్గొంటారన్నారు. 20వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు స్వామివారి సామూహిక వ్రతములు అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. 21వ తేదీ స్వామివారి రాయబార మహోత్సవం, 22వ తేదీ తిరు కల్యాణోత్సవం, 23వ తేదీ స్వామి వారి గరుడోత్సవము, 24వ తేదీ స్వామివారి పవళింపు సేవ జరుగుతాయన్నారు. ప్రతిరోజు రాత్రి భజన కార్యక్రమాలు, కోలాటం, కూచిపూడి జానపద నత్య ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి అధ్యక్షులు జాన్‌ముడి

సమగ్ర శిక్ష జెఎసి సమావేశం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా సమగ్ర శిక్ష జె ఏ సి కార్యవర్గం, మండల సభ్యులకు శిక్షణ సమావేశం ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా సమగ్ర శిక్ష జె ఏ సి అధ్యక్షులు కె. జాన్ ముడి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేసిన నిరవధిక సమ్మె, దాని ఫలితాల గురించి హాజరైన సమగ్ర శిక్ష సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష కష్ణాజిల్లా జేఏసీ ఉపాధ్యక్షులు ఎల్ రాజేష్ బాబు డేటా ఎంట్రీ ఆపరేటర్ కే పద్మరాజు, ఎంఎఎస్ కోఆర్డినేటర్, బి రమణకుమారి, కోశాధికారి ఎం ప్రశాంతి, మరియు సమగ్ర శిక్ష కార్యవర్గ సభ్యులు మరియు మండలాల సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

సచివాలయం, ఆర్‌బికె కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేస్తూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విస్తృత కృషి చేస్తున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు, మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, వైసీపీ రైతు విభాగం ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు ముఖ్య అతిధులుగా విచ్చేసి చల్లపల్లి మండలం కొత్తమాజేరులో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ జగనన్న విలేజ్ క్లినిక్ ప్రారంభించారు. అనంతరం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని సాలిపేట, రామానగరంల్లో నూతనంగా నిర్మించిన రెండు గ్రామ సచివాలయాలు ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళలను ఉద్దేశించి సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ, మహిళలు అభివద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు, ఎన్ని కుంట్రాలు, కుతంత్రాలు చేసినా , రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధిక స్థానాల్లో గెలుపొంది, మరల ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాగిరి సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మీనారాయణ, ఎంపిటిసి తమ్ము మనోజ్ పిఎసిఎస్ ఛైర్పర్సన్ అరజా శివ శంకర్, పంచాయతీ కార్యదర్శి బివి సుబ్బారావు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్ పాల్గొన్నారు

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. దూర ప్రాంతాల నుండి సుమారు 18 వేల మంది భక్తులు ఆదివారం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకున్నట్లు తెలిపారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి ఏర్పాట్లు పరిశీలించినట్లు తెలిపారు.


దేవాలయంలో భక్తుల రద్దీ

నేడు కలెక్టరేట్లో 'స్పందన '

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బాలుడి మృతి : కొల్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలో బ్రహ్మపురంలోని మున్సిపల్ పార్కు గేటు మీద పడి ఆరేళ్ల బాలుడు వడ్డీ దినేష్ మతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని, బాలుడు మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆరోపించారు.మతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని రవీంద్ర ఆదివారం పరామర్శించి బాలుడు మతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు. బ్రహ్మపురంలోని డీఈఓ కార్యాలయం సమీపంలో అద్దెకు ఉంటున్న ఆటో డ్రైవర్ వడ్డి లక్ష్మీకాంత్ – నాగలక్ష్మి దంపతుల రెండవ కుమారుడు దినేష్ కుమార్ (06) జవహర్ పబ్లిక్ స్కూల్ లో యూకేజీ చదువుతున్నాడు. రోజూ మాదిరి స్కూల్ నుండి ఇంటికి వచ్చిన దినేష్ పార్కు వద్ద ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు పార్కు ప్రధాన గేటు దినేష్ మీద పడి మతి చెందిన విషయం తెలిసిందే. ఇది కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం చేతనే అధికారులు పట్టించుకోకపోవడం చేతనే ఈ ఘటన జరిగిందని దీనికి ప్రభుత్వమే కారణమని కాబట్టి తక్షణమే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని రవీంద్ర డిమాండ్ చేశారు.



22న ధాన్యం బకాయిల కోసం సామూహిక రాయబారం



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం

ధాన్యం బకాయిల కోసం ఈనెల 22వ తేదీన 10గంటలకు విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కార్యాలయం వద్ద సామూహిక రాయబారం కార్యక్రమం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు తెలిపారు. ఆదివారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో వారు మాట్లాడుతూ వ్యవసాయం దినదిన గండంగా మారుతుందని, పంట విత్తిన రోజు నుండి, చేతికి వచ్చేవరకు అనేక ఆటుపోట్లు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. ఎరువులు, పురుగుమందుల ధరలు అందుబాటులో ఉండటం లేదన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో, ట్రాక్టర్ కిరాయిలు, కోత, పొత యంత్రాలు, స్ప్రేయర్ల కిరాయి ఖర్చులు పెరిగిపోతున్నాయనీ చీడ, పీడలు ప్రకతి వైపరీత్యాలు వెంటాడుతున్నాయని చెప్పారు. ఈ సంవత్సరం సీజన్ ప్రారంభంలో అధిక వర్షాల వలన, నారుమళ్ళు, ఎద జల్లినవి, నాట్లు వేసినవి డ్రైనేజ్ సౌకర్యం సరిగ్గా లేక మునిగిపోవడంతో, తిరిగి మరల నాట్లు వేయడానికి రెండు రెట్లు ఖర్చు పెరిగిందన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను రావటంతో పనల మీద ఉన్నవని , నిలువు మీద ఉన్నవి కూడా నీటిలో నాని, రైతు విపరీతంగా నష్టపోయి, నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ధాన్యం రంగు మారి, పాయ రావటంతో, మిల్లర్లు, మధ్య దళారులు ధర తెగ్గోసి కొన్నారన్నారు. ఇన్ని కష్టాల మధ్య ఆర్. బి. కే ల ద్వారా ధాన్యం అమ్మితే జనవరి 13 తర్వాత రైతు ఖాతాలలో ఇప్పటివరకు నగదు జమ కాలేదన్నారు. దీనితో రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, కుప్ప నూర్పిడి చేసిన ట్రాక్టర్ కిరాయిలకు, వ్యవసాయ కార్మికులకు, రెండో పంటగా సాగు చేస్తున్న మినుముకు మందుల కొనుగోలుకు అప్పుల కోసం తిప్పలు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. కావున ధాన్యం బకాయిల కోసం ఈనెల 22వ తేదీన విజయవాడ రాష్ట్ర సివిల్ సప్లై ఆఫీస్ వద్ద జరిగే, సామూహిక రాయబార కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు పని కల్పించాలి : సిఐటియు



మాట్లాడుతున్న నరసింహులు

ప్రజాశక్తి-విజయవాడ: రైల్వే అధికారులు సెంట్రల్ లేబర్ అధికారి ఆదేశాల ప్రకారం వెంటనే విజయవాడ రైల్వే స్టేషన్‌లోని కాంట్రాక్ట్ కార్మికులను పనిలో నియమించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గవర్నర్ పేటలోని శ్రీశ్రీ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు, సిఐటియు జిల్లా నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, ఇ.వి.నారాయణ మాట్లాడుతూ విజయవాడ రైల్వే స్టేషన్లో పారిశుధ్య పనులు, వాటర్ ఫిల్లింగ్ పనులను గత 15 సంవత్సారాల నుండి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఏడు నెలలుగా పని కల్పించాలని పోరాడుతుంటే రక్షక్, పద్మావతి సంస్థల కాంట్రాక్టర్లు, రైల్వే అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ సంస్థలు కార్మికులను తొలగించిన సందర్భంలో ఎటువంటి చట్టాలను అనుసరించలేదని, అన్ని సందర్భాలలో చట్ట విరుద్ధంగా వ్యవరించారని, పాత వారిని పనిలో అపేసి, కొత్త వారితో పని చేపించుకోవటం చట్టబద్ధత కాదని, కార్మికులకు యజమాని రైల్వే గానీ, కాంట్రాక్టర్ కాదని చెప్పారు. ఉద్దేశ్యపూర్వకంగా కార్మికులను కాంట్రాక్టర్లు ఆపితే రైల్వే పట్టనట్టుగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ నెల 20లోగా కార్మికులకు పని కల్పించి, రైల్వే అధికారులు కార్మిక చట్టాలు అమలయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైల్వే అధికారులు సమస్యను పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమవేశంలో ఆదిలక్ష్మి, ప్రసన్న, రమణమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

సమాజ పురోగతి విద్యతోనే సాధ్యం

ఎస్ఆర్‌జిఇసి విద్యా వనంలో వికసించిన విద్యా కుసుమాలు దేశ విదేశాల్లో పేరెన్నికగన్న ప్రైవేటు, పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో కొలువులు సాధించడం ప్రశంసనీయమన్నారు. సవాళ్లతో కూడిన సమాజంలో ఉండే సమస్యలను అధిగమించాలంటే సాంకేతిక కళాశాలల ప్రయత్నం మరింత పెరిగాలని కోరారు. ఆ విధంగా 2035 సంవత్సరానికి రాష్ట్రంలో ఉన్నత విద్యలో గ్రాస్‌ఎన్రోల్డ్ మెంట్ నిష్పత్తి 50 శాతానికి చేరుకుంటుందని అభిప్రాయపడ్డారు. ఇది ప్రస్తుతం 37 శాతంగా ఉందని, జాతీయ స్థాయిలో 21 శాతమని తెలిపారు. విద్యాసంస్థలు భవిష్యత్ అవసరాలకు కావాల్సిన ప్రణాళికను రచించుకోవడం అవసరమన్నారు. గ్రామీణ ప్రాంత వాసులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యం, దూరదృష్టి, అభిరుచి, ఆలోచన దృక్పదాలతో ఎస్ఆర్‌జిఇసి స్థాపించి నిలకడగా ఉన్నత విద్యాప్రమాణాలను పాటిస్తూ నడపడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, పెన్నెరు ప్రభాకరరావు, మోల్పూరి కృష్ణారావు, అడ్సుమిల్లి అశ్వర్ధ నారాయణమూర్తి, వెంకట రామ శేషాద్రిరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్, ఎస్‌పి అజ్మా నయీం తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీ వాసులకు ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేయాలి

స్థలాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. బడా కంపెనీల కోసం పేదలను బలి చేస్తున్నారన్నారు. కబేళా ఏర్పాటు చేసి ఇప్పటికే నివసిస్తున్న పేదలను పొమ్మనకుండా పొగబెడుతున్నారని చెప్పారు. వాంబేకాలనీలో రైల్వే అండర్ బ్రిడ్జి కట్టకపోగా రైల్వే ట్రాక్ పక్కన నడిస్తే జరిమానాలు విధిస్తున్నారని మండిపడ్డారు. సరైన దారి లేకపోయినా అనేక ఇబ్బందులతో నడుస్తున్న పేదలకు దారి మూసేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పునరావాస కాలనీల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. నగరపాలక సంస్థలో వామపక్షాల పాలనలో అజిత్ సింగ్ నగర్, పాయకాపురంలోని వివిధ కాలనీలలో నామమాత్రపు ధరలకే రిజిస్ట్రేషన్ చేసి పట్టాలిచ్చిన ఘన చరిత్ర ఉందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌లోపే వాంబేకాలనీలో రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలు పేదలకు ఇవ్వాలని, డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర రమణారావు, కె.దుర్గారావు, సాంబిరెడ్డి, పి.కృష్ణ, ఎస్‌కె పీరుసాహెబ్, ఎ.రత్నకుమారి, జై.కళ్యాణ్, అప్పన్న, సూరిబాబు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కేశవయ్య, రాము, రమేష్, ఎస్.కృష్ణ, చింతల శ్రీను, లంక సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మారిలా... చాప కింద నీరులా...

ఉన్నట్లు గుర్తించారు. మల్టీబాసిల్లరీ(ఎంబి) దశలో ఉన్న వారిలో కుష్టు వ్యాధి లక్షణాలు తీవ్ర స్థాయిలో ఉంటాయి. అంటే శరీర భాగాలు స్పర్శను కోల్పేయే ప్రారంభ దశలో శరీరం ఎరుపు రంగులోకి మారుతుంది. దీంతో పాటుగా చర్మం పెచ్చులుగా లేచిపోవడానికి సిద్ధంగా ఉండటం వంటి లక్షణాలు అధికంగా ఉంటాయి. పాసీబాసిల్లరీ(పిబి) స్టేజ్ వ్యాధి ప్రారంభ దశ తిరువూరు, ఇబ్రహీంపట్నం, జికొండూరు, వత్సవాయి, విస్సన్నపేట, విజయవాడ అర్బన్, రెడ్డిగూడెం, పెనుగంచిప్రోలు, నందిగామ, కంచికచర్ల, మైలవరం తదితర ప్రాంతాల్లో కేసులు ఎక్కువుగా నమోదవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరో దఫా పరీక్షలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇది వరకు చేపట్టిన వైద్య పరీక్షల్లో కూడా వేల సంఖ్యలో అనుమానాస్పద కేసులు ఉన్నట్లు గుర్తించారు. గతేడాది 2023 జూన్ 26 నుంచి 2023 జూలై 31 వరకు ప్రత్యేక సర్వే నిర్వహించారు. అందులో 16,45,408 మందికి స్క్రీన్ టెస్టులు నిర్వహించారు. వీరిలో 10,300 అనుమానాస్పద(సస్పెక్టెడ్) కేసులు ఉన్నట్లు పరీక్షల్లో గుర్తించారు. వీటిల్లో 102 మందికి రోగం వ్యాప్తించినట్లు నిర్ధారించారు. వీరిలో 54 మంది మల్టీబాసిల్లరీ(ఎంబి) దశలోను, మరో 48 మంది బాధితులు పాసీబాసిల్లరీ(పిబి) దశలోను ఉన్నట్లు తేల్చారు. మరో మూడు మంది రోగులకు ప్రమాదకర దశలో ఉన్నట్లు నిర్ధారించారు. అంతేకాకుండా పిల్లలు కూడా బాధితులుగా మారారు. 5 ఏళ్ల నుంచి 15 సంవత్సరాల్లో ఉన్న 12 మంది బాలబాలికల ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. రోగుల కుటుంబ సభ్యులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి ఈ వ్యాధి సోకకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పామాయిల్ సాగుకు ప్రోత్సాహం

పాటు నాలుగు సంవత్సరాల పాటు తోటల సేద్యం ఖర్చులకు ప్రభుత్వం సాయం అందిస్తోంది. తీగజాతి తోటలకు అవసరమైన పందిర్లు ఏర్పాటుకు అవసరమైన రాతి స్తంభాలకు ప్రభుత్వం రాయితీ ఇస్తోంది.

ప్రశ్న: పామాయిల్, తీగ తోటల పందిర్లకు ప్రభుత్వం ఎంత సాయం అందిస్తోంది?

పామాయిల్ కంపెనీలు మొక్కలు అందిస్తున్నాయి ఎకరాకు 57 పామాయిల్ మొక్కలు ఉచితంగా అందిస్తున్నాం. ఒక్కో మొక్క విలువ రూ.193 చొప్పున మొత్తం మొక్కలకు రూ.11 వేలు అందుతోంది. పామాయిల్ గెలలు అందుబాటులోకి వచ్చే వరకు నాలుగు సంవత్సరాల పాటు అంతర్ సేద్యానికి ఎరువుల వినియోగానికి ఒక్కో ఎకరాకు రూ.2,100 రాయితీని ప్రభుత్వాలు అందిస్తున్నాయి. రాయితీల్లో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 40 శాతంగా ఉన్నాయి. తీగ జాతి తోటల్లో పందిర్లకు ఎకరాకు రూ.2.25 లక్షలకుపైగా వ్యయం అవుతుంది. పందిరి పాతడానికి అవసరమైన రాళ్లకు ఎకరాకు రూ.లక్ష వరకు రాయితీ ఇస్తున్నాం.

ప్రశ్న: పామాయిల్ సాగు విస్తర్ణం పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

జిల్లాలో పాయాయిల్ సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తిస్తున్నాం. టెక్నికల్ ఫీజు బులిటీ ఉన్న ప్రాంతాలకు పామాయిల్ కంపెనీలకు అనుసంధానం చేస్తున్నాం. ప్రభుత్వం, రైతులు, కంపెనీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. జిల్లాలోని పామాయిల్ రైతులతో పంతంజలి, ఫుడ్ ప్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ కంపెనీలు ఒప్పందం కుదుర్చుకోవడం జరుగుతోంది. మార్కెట్ ధరలకు పామాయిల్ గెలలను కంపెనీలు కొనుగోలు చేయాలి. మొక్కల పంపిణీ, నాలుగేళ్ల పాటు సాగు వ్యయం భరించడం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం తదితర కారణాలతో పామాయిల్ సాగు క్రమేణా పెరుగుతోంది.

ప్రశ్న: ఈ సీజన్‌లో మామిడి సస్యరక్షణకు రైతులకు సూచనలు ఇచ్చారా?

బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం, దివితాలూకా తదితర ప్రాంతాల్లో మామిడి తోటలున్నాయి. ఈ ఏడాది పూత ఆలస్యం అయింది. తేనే మంచు పురుగు, తామర పురుగుల బెడద ఉంది. సస్యరక్షణ చర్యలపై ఉద్యానశాఖ అధికారులు రైతులకు సూచనలు ఇస్తున్నారు. దశల వారీగా పురుగు నివారణకు క్లోరోఫైరిఫాస్, ఇమిడా క్లోపిడ్, ఆకు, కాయ మచ్చ తెగుళ్ల నివారణకు ఎంట్రకాల్, బావిస్టన్, సాఫ్, ఎం-45, కాంటాఫ్ తదితర మందులను అధికారుల సూచనల ప్రకారం ఉపయోగించాలి.

ప్రశ్న: మామిడికి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నారా?

మామిడికి పిందె దశలో ఫ్రూట్ కవర్లను తొడగాలి. కాయ మచ్చ, ఇతర తెగుళ్ల ఆశించే అవకాశం ఉండదు. పురుగుమందుల పిచికారీ తగ్గించుకోవచ్చు. పురుగు మందుల అవశేషాలు తక్కువగా ఉన్న మామిడి కాయలకు మార్కెట్‌లో ధర ఎక్కువగా లభిస్తుంది. ఈ కాయలను దేశంలోని ఇతర ప్రాంతాలకు, విదేశాలకు బయర్లు ఎక్కువగా ఎగుమతి చేస్తున్నారు. రైతులే స్వంతంగా మార్కెటింగ్ చేసుకోవడానికి వీలుగా రైతు ఉత్పత్తి దారుల సంఘాలు (ఎఫ్‌పిఓ)లను ఏర్పాటు చేశాం. జిల్లాలో పది ఎఫ్‌పిఓలు పని చేస్తున్నాయి. సమిష్టిగా ఉత్పత్తిదారులే నేరుగా మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చు. అగ్రికల్చరల్ ప్రొడక్టు ఎక్స్‌ఫోర్టు డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫెడా) హోలి నెట్ సైట్‌లో మామిడి రైతులు తమ ఉత్పత్తులను నమోదు చేసుకునే అవకాశం ఉంది. మామిడి ఉత్పత్తి చేసే రైతులు తమ పేర్లను ఈ సైట్‌లో నమోదు చేసుకోవడం ఉపయోగకురంగా ఉంటుంది. ఈ సైట్‌లో బయర్లు ఉంటారు. ఈ సైట్ ద్వారా మామిడిని మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉంది.



800 మందికి అన్నదానం

విజయవాడ: ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్థానిక రామలింగేశ్వర్ నగర్ కృష్ణానదీ ఒడ్డున సుమారు 800 మంది నిరుపేదలకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ రాసంశెట్టి నందకిషోర్ మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు లెక్కలేనన్ని కార్యక్రమాలు చేశామని, వాటిల్లో ఎక్కువ శాతం అన్నదాన కార్యక్రమాలేనని, నిరుపేదలకు సేవ చేయడం ట్రస్ట్ సభ్యులందరికి చాలా సంతోషం అని, దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తనూజారాణి తదితరులు పాల్గొన్నారు.



ముగ్గురు జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి-పమిడిముక్కల : పేకాట,జూదం, చిత్తాటపై ఉక్కుపాదం మోపుతామని పమిడిముక్కల ఎస్సై కుడిపూడి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని ఐనాపూరు గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లి ముగ్గురిని అరెస్టు చేసి వారి నుండి 2,650 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలైన మంటాడ, లంకపల్లి, కష్ణాపురంలలో ఎప్పటికప్పుడు పోలీసుల పర్యవేక్షణ ఉంటుందన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి మిద్దే సెంటర్ శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరుణాళ్ల సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల భక్త బృందం కమిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను మ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవి ఆదివారం ఆవిష్కరించారు. ఎం.రమేష్‌బాబు, సిహెచ్.శ్రీనివాసరావు, ఎ.భూలక్ష్మి, ఎం.రమేష్‌బాబు, పి.మహేష్, పాల శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, దేవస్థానం ఈవో జేవీ నారాయణ పాల్గొన్నారు.

ప్రజలు తమ హక్కులను పోరాడి సాధించుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి : హక్కుల ఉద్యమాన్ని బలోపేతం చేయటం ద్వారానే ప్రజలు తమ జీవితాలను మెరుగు పరచు కోగలగుతారని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.చిట్టిబాబు అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా 20వ పౌర హక్కుల సంఘం మహాసభ స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ వీరేశలింగం అధ్యక్షతన జరిగింది. చిట్టిబాబు మాట్లాడుతూ అధిపత్య శక్తులు, ప్రభుత్వ అణచివేత చర్యల నుండి అణచివెతకు గురైన వారు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం లౌకిక దేశమా ! అనే అంశంపై విప్లవ రచయతల సంఘం సీనియర్ బాధ్యులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడారు. మాదకద్రవ్యాలు యువతపై ప్రభావం అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ మధుబాబు ఉపన్యసించారు. పి.మంజుశ్రీ, షేక్ నాగర్‌వలి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్, ఎన్.నరసింహారావు, వి.పేరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ టి.రాజారావు, పి.రాజారావు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ (ఎమ్‌టిఎంసి) పరిధిలోని కాజా వద్ద పుల్లయ్య చెరువు ఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని కమిషనర్ నిర్మల్‌కుమార్ పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించి ఆక్రమణలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. దీంతో పోలీసుల సహకారంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది డిప్యూటీ సిటీప్లానర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణలను ఆదివారం తొలగించారు. కార్యక్రమములో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి రమేష్, టౌన్ ప్లానింగ్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి:పై కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు శ్రీ భ్రమరాంభికా సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వార్ల దేవస్థానం, శ్రీ కాళహస్తి ఆలయ చైర్మన్ అంజూరి శ్రీనివాస్, ఆలయ అధికారులు, ప్రధానార్చకులు పట్టు వస్త్రాలను ఆదివారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామారావు కాళహస్తి దేవస్థానం వారికి అలయ మర్యాదల నడుమ స్వాగతం పలికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహనాధికారి వారి చేతుల మీదుగా కాళహస్తి దేవస్థానం వారు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ



వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి వారు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు మరియు చిత్రపటం అందజేశారు.

మంటాడలో 'పల్లెబాట'



ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవినీతిమయం అయిందని, గ్రామాల్లో రోడ్లు కూడా వేయలేక దిక్కులేని పరిస్థితుల్లో ఉందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. ఆదివారం మండలంలోని మంటాడ గ్రామంలో 14వ రోజు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఇసుక దోపిడికి పాటుపడుతున్నారని, పంచాయతీలో నిధులు లేకుండా చేశారని ఆయన విమర్శించారు. మంటాడ గ్రామాభివద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర రామారావు, జనసేన పార్టీ నాయకులు చనక కిరణ్, దేవరపల్లి అనిల్ కుమార్, ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం, జక్క శ్రీనివాసరావు,మైనేని ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

చిన్నికి జై భీమ్ ఆర్మీ మద్దతు

ప్రజాశక్తి-విజయవాడ : వైసిపి ప్రభుత్వం ఎస్.సి కాలనీ లో ఒక తట్టేడు మట్టి వేసిందా అని విజయవాడ పార్లమెంట్ టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సైకో సి.ఎం జగన్ ను సూటిగా ప్రశ్నించారు. ఆదివారం గురునానక్ కాలనీ లోని అన్న క్యాంటీన్ ప్రాంగణం నందు జై భీమ్ ఆర్మీ ఎన్టీఆర్ జిల్లా విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న కేశినేని శివనాథ్ ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం చిన్ని మాట్లాడుతూ.. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని జగన్ పాటించటం లేదని విమర్శించారు. ఈ సభకు అధ్యక్షత వహించినజై భీమ్ ఆర్మీ ఫౌండర్ గొర్రె ముచ్చు వెంకట నరసింహరావు మాట్లాడారు. జై భీమ్ ఆర్మీ నూతన కార్యవర్గం సభ్యులు కేశినేని శివనాథ్



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి. డి. పి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా , మైనారిటీ సెల్ స్టేట్ సెక్రెటరీ ఎమ్.డి. పతావుల్లా , ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ ,టిడిపి నాయకులు కామా దేవరాజు , జై భీమ్ ఆర్మీ వర్కింగ్ ప్రెసిడెంట్ కామా వెంకట నరసింహారావు, జై భీమ్ నాయకులు కట్టా సునీల్ , కొండ సురేష్ , బాలయ్య, వసంత రావు పాల్గొన్నారు.

కార్మికుల్ని మళ్లీ బానిసల్ని చేసే కుట్రలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తిప్పికొట్టేందుకు ఐక్యంగా పోరాడాలి : సిఐటియు

ప్రజశక్తి-మంగళగిరి రూరల్ : కార్మిక ఐక్యత ద్వారానే కార్మిక హక్కులను సాధించుకోగలం సిఐటియు మాజీ నాయకులు ఈమని అప్పారావు అన్నారు. సిఐటియు మంగళగిరి రూరల్ కమిటీ విస్తృత సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన అప్పారావు మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని, కార్మికులకు రక్షణగా ఉండే అనేక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని చెప్పారు. వీటివల్ల కార్మికులను బానిసలుగా మారే ప్రమాదముందని, ఈ పరిస్థితుల్లో కార్మికులు ఐక్యంగా ఉండి కార్మిక సంఘాలను ఏర్పరచుకొని హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ కార్మికులు బానిసలుగా 18 గంటల పని చేయాల్సిన దుస్థితిని అనుభవిస్తున్న రోజుల్లో కార్మికులు తిరగబడి పోరాటాల ద్వారా 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నారని వివరించారు. కానీ నేటి పాలకులు మరల కార్మికులను



12 గంటలు 15 గంటలు పని రోజులకు తీసుకెళ్తున్న పరిస్థితులు మోడీ, జగన్మోహన్‌రెడ్డి పాలనలో వస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలను పోరాటాలతో తిప్పికొట్టాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా చీమలదండు పార్వతి, వుద్దంటి దుర్గారావు, ఉపాధ్యక్షులుగా బద్దిల ఆనంద్, నూతక్కి స్వర్ణ, సహాయ కార్యదర్శులుగా కుక్కమల్ల రాజేశ్వరి, ఎం.నాగరాజు, కోశాధికారిగా వట్రం పూర్ణయ్య, కమిటీ సభ్యులుగా కత్తుల సురేష్, ఎన్.జోజిరాణి, జి.నాగేశ్వరావు, దుపాటి బుల్లిబాబు, కాజా రామయ్య, కె.కృష్ణ, శివకుమారి, నాగేంద్రబాబు, నాగయ్య ఎన్నికయ్యారు.



దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించినట్లు అధ్యక్షులు అనిల్ తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ప్రముఖులు కొల్లిపర వెంకట నరసింహారావు హాజరై మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసిజియఫ్, బి కే ఎస్ పి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ బచ్చు నాగ వెంకట సుదర్శన్ ఉపాధ్యక్షులు ముప్పిడి గుప్తా వాసవి క్లబ్ గుడివాడ కోశాధికారి పెదమల్లుగోపాలకష్ణమూర్తి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



టిడిపిలో చేరిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసేది నారా చంద్రబాబు నాయుడే నని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం లోని వివిధ వార్డులకు చెందిన 150 మంది వైసీపీ కార్యకర్తలు వైసీపీని వీడి ఆ పార్టీ నాయకుడు కల్లేపల్లి రానా ప్రతాప్ నేతత్వంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ జగన్ పాలనలో యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, 15 డివిజన్ ఇంచార్జ్ హాసిం బేగ్ ,కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము దేవరపల్లి అనిత దింటకుర్థి సుధాకర్, నగర అధ్యక్షుడు ఇలియాస్ షాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, మరకానీ పరబ్రహ్మం, అబ్దుల్ అజీమ్, గోకుల్ శివ, అడపా రత్నాకర్ శివకోటి రాజేంద్రప్రసాద పాల్గొన్నారు.

అవని తేజతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-మోపిదేవి : కూరగాయల పంటల సాగు విధానంలో నూతనంగా వచ్చిన అవనితేజ విత్తనాలు రైతులకు ఎంతో లాభాన్ని చేకూరుస్తాయని కంపెనీ రీజినల్ మేనేజర్ ఎం.హరి తెలియజేశారు. ఆదివారం మోపిదేవి మండలంలోని నాగాయతిప్ప పంచాయతీ శివారు పోచిగానిలంక వద్ద రైతు ప్రదర్శన క్షేత్రం అవనితేజ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ విత్తనం నాటిన అనంతరం 60 నుండి 65 రోజులకు మొదటి కోతకు వచ్చి కాయలు బరువుగా గట్టిగా 90 నుండి 100 గ్రాముల వరకు ఉంటుందన్నారు. ఈ రకం పంటను దూరప్రాంతాలకు రవాణా చేసుకునేందుకు కూడా ఎక్కువ అనుకూలంగా ఉంటాయి. ఇప్పటికే మోపిదేవి మండలంలో పలు ప్రాంతాలలో రైతులు ఈ రకం విత్తనాలను వాడి అధిక లాభాలు గడించారన్నారు. సేల్స్ ఆఫీసర్ నవీన్, కంపెనీ డిస్ట్రిబ్యూటర్ అజయ్, రైతులు మత్తి సత్యనారాయణ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు

తయారీ రంగ ప్రోత్సాహకానికి కెనరా రోబెకో ఫండ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా మాన్యుఫ్యాక్చరింగ్‌కు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్‌ను ప్రారంభించినట్లు సంస్థ హెడ్ బండారీ దత్తా తెలిపారు. నగరంలోని కెనరా రోబెకో సంస్థ కార్యాలయం నందు గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తయారీ రంగంపై ఆధారపడ్డ వారికి తగిన విధంగా సహకారం అందించే విధంగా ఈపథకాన్ని రూపొందించి నట్లు తెలిపారు. తయారీ పరిశ్రమకు కావాల్సిన పెట్టుబడిని అందించడంతో పాటు, సంస్థ అవసరానికి తగినట్టుగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈమ్యూచువల్ ఫండ్ 16 ఫిబ్రవరిన ప్రారంభమై 1 మార్చిన ముగుస్తుందని తెలిపారు. ఈఫండ్ ఓపెన్ ఎండ్ ఈక్విటీ స్కీమ్‌గా రూపొందించారని తెలిపారు. వివరాలకు నగరంలోని కునరా రోబోకో సంస్థ కార్యాలయం నందు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నోటి సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నోటి సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని, నోటి సంరక్షణ కోసం సెన్సోడైన్ సంస్థ సరికొత్తగా మౌత్‌వాష్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు కంపెనీ ప్రతినిధి ఎం.ఎస్.రామచంద్ర తెలిపారు. నగరంలోని ఓహోటల్‌లో వినియోగదారుల అవగాహన కోసం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ సెన్సోడైన్ తన తాజా ఆవిష్కరణ కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ పేరుతో మౌత్‌వాష్‌ను అందిస్తుందని తెలిపారు. దంత సంరక్షణకు ఇది ఎంతగానో సహకరిస్తుందని తెలిపారు. సెన్సిటివిటీ దంతాలు ఉన్న వ్యక్తుల కోసం రూపొందించిన టూత్‌పేస్టు, బ్రష్‌ల శ్రేణిలో సరికొత్తగా పనిచేస్తుందని తెలిపారు. దీని వలన దంతాల సున్నితత్వం, ఎనామిల్ పొర పాడు కాకుండా, బలమైన దంతాలను కాపాడే విధంగా రక్షణ ఇస్తుందని తెలిపారు, దీనిలోని ఫ్లోరైడ్ కావిటీస్‌తో పోరాడటానికి సహకరిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పల్సర్ వాహనాలు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ టూ వీలర్ కంపెనీ బజాజ్ ఆటో ఆధ్వర్యంలో పల్సర్ శ్రేణిలో సరికొత్తగా పల్సర్ ఎన్ 160, ఎన్ 150 వాహనాలను ఆదివారం ఉదయం నగర మార్కెట్‌లోకి విడుదల చేశారు. బెంజిసర్కిల్ వద్దగల బజాజ్ షోరూమ్‌లో జరిగిన కార్యక్రమంలో వరుణ్ బజాజ్ డైరెక్టర్ పి.వి.సత్యనారాయణ వాహనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజాజ్ వాహనాలకు ఎప్పుడూ చక్కని



ఆదరణ ఉంటుందని తెలిపారు. యువత కోసం ఎప్పటికపుడు సరికొత్త వాహనాలను తీసుకువస్తున్నామని ముఖ్యంగా పల్సర్ వాహనాలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సరికొత్త టెక్నాలజీతో నూతనంగా తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ వాహనాలకు డిజిటల్ కన్సోల్‌లో అదనపు ఫీచర్లు ఉంటాయని తెలిపారు. బ్లూటూత్ ఆప్షన్, మల్టీ ఇన్ఫర్మేషన్ ఆప్షన్, బ్యాటరీ ఇండికేటర్, వంటి ఫీచర్లు ఉంటాయన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల ప్రధానషోరూమ్‌తో పాటు కానూరు, భవానీపురం, నున్న, వన్‌టౌన్‌లోని తమ షోరూమ్‌లలో కూడా వాహనాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్ వై.పద్మజ, వరుణ్ బజాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కళ సామాజిక చైతన్యానికి ఉపయోగపడాలి

వాతావరణ శాస్త్ర నిపుణులు డాక్టర్ ఎస్.బి.ఎస్.నరసింహారావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అండ్ జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ఆక్రందన– 'ఏ మిచౌంగ్ తుపాను' అనే అంశంపై చిత్రకారులకు నిర్వహించిన ఆర్ట్ కాంటెస్ట్‌లో విజేత చిత్రాలతో ప్రదర్శన, బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం ఆదివారం ఉదయం రాఘవయ్య పార్కు ఎదురుగా బాలోత్సవ్ భవన్ మొదటి అంతస్తులో ఘనంగా జరిగింది. చిత్రకళా ప్రదర్శనను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వాతావరణ శాస్త్ర నిపుణులు డా.ఎస్.బి.ఎస్.నరసింహారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వలన రైతు తీవ్రంగా నష్టపోతున్నారని...ఆ రైతుల ఆక్రందనను తెలియపరిచేందుకు ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ఆక్రందన 'ఏ మిచౌంగ్ తుపాను' రాష్ట్రం నలుమూలల నుంచి విశేష స్పందన లభించటం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. కళ సామాజిక చైతన్యానికి ఉపయోగపడేలా ఉంటే ఎన్నో విషయాలను సామాన్య ప్రజలకు చేరేలా చూడొచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి జాషువా సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ఎ.సునీల్ కుమార్ అధ్యక్షత వహించగా అతిథులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నుంచి ఎం.సూర్యనారాయణ, ఫోరంఫర్ ఆర్టిస్ట్స్ జనరల్ సెక్రటరీ స్ఫూర్తి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నుంచి ఎం.హరిబాబు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి



గుండు నారాయణరావు రైతు సమస్యలు వాటికై కళల ఆవశ్యకత అనే అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిచ్చుకను చేసుకుందామా మచ్చిక అనే నినాదంతో స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్తంగా నిర్వహించబోతున్న సేవ్ స్పారో జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల పోస్టర్‌ను అతిథుల చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం విజేతలకు క్యాష్ అవార్డులతో పాటు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఉపాధ్యక్షుడు గిరిధర్ అరసవల్లి, ఉప కార్యదర్శి ఎస్.పి.మల్లిక్, మహిళా విభాగం ఇన్చార్జి సంధ్యారాణి, 64 కళలు, కామ్ ఎడిటర్ కళాసాగర్ పర్యవేక్షించగా... వర్కింగ్ కమిటీ మెంబర్స్ శ్రావణ్ కుమార్, మేడా రజని, నారాయణ రావు, సౌజన్యలక్ష్మీ ప్రియాంక, సింధూశ్రీ లతో పాటు నగరానికి చెందిన పలువురు కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

చారిత్రక వారసత్వ సంపద కాపాడుకోవాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మనకు ఎంతో సంస్కృతి సంపద ఉందని, మన సంస్కృతి, చారిత్రక శకలాలను పదిలపరచుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. మొగల్‌రాజపురంలోని మధు మాలక్ష్మీ కాంప్లెక్స్‌లో వారసత్వ సంపదను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించే ప్రిజర్వ్ హెరిటేజ్ ఫర్ పోస్టెరిటీ అనే అంశంపై ఆదివారం అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివనాగిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల తాను పల్నాడు జిల్లాలోని దాచేపల్లి మండలం, జిట్టగామాలపాడులో పర్యటించగా పురాతన సంపద ఎంతో గుర్తించినట్లు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన ఆలయాలు సరైన ఆదరణ లేకుండా ఉన్నాయని, అంతటి చరిత్ర కల వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అక్కడ ఎంతో చరిత్ర కలిగిన ఆలయ శకలాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి

పురాతన సంపదను గుర్తించిన ప్రదేశాన్ని చూపిస్తున్న శివనాగిరెడ్డి



పునరుద్ధరణకు స్థానికులు ముందుకు వస్తే, స్థపతిగా అనుభవం ఉన్న తాను ఉచితంగా సాంకేతిక సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పరిశీలించిన కట్టడాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

ఘర్షణలో యువకులకు గాయాలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బైపాస్ రోడ్డు చర్చి సెంటర్‌లో శనివారం రాత్రి ఇద్దరు మత పూజార్ల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు యువకులు కత్తిపోట్లకు గురయ్యారు. పాల్వంచకు చెందిన జ్యోతిష్యుడు (పూజారి) రమేష్ చారి కొద్ది కాలంగా తిరువూరు బైపాస్ రోడ్ సెంటర్లో నివసిస్తూ పూజలు చేస్తూ ఉంటాడు. తిరువూరుకు చెందిన మసీదు మౌజాన్ అఫ్రోజ్, ఆరిఫ్, సయ్యద్ అనే యువకులు, దెందులూరు, నెల్లూరు నుంచి వచ్చిన శ్రీకాకుళం మహేశ్వరరావు, నరసింహారావుల నడుమ రాత్రి 12 గంటల సమయంలో బైపాస్ రోడ్డులో ఘర్షణ జరిగింది. అఫ్రోజ్, ఆరిఫ్, సయ్యద్‌లను మహేశ్వరరావు, నరసింహారావులు కత్తులతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. అపస్మారక స్థితిలో ఉన్న యువకులను పోలీసులు తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరిఫ్ (19)కు కడుపులో బలమైన గాయం కావడంతో పేగులు బయటకు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. అఫ్రోజ్ (25) తలకు, అతని స్నేహితుడు సయ్యద్ (19) చేతికి తీవ్రగాయాలయ్యాయి. అత్యవసర చికిత్సకు



ఘర్షణలో గాయపడిన యువకుడు

ముగ్గురిని విజయవాడ తరలించారు. వీరిలో ఒక యువకుని పరిస్థితి విషమంగా ఉంది. కొన్నేళ్లుగా రమేష్, ఉస్మాన్‌ల స్నేహంగా ఉంటున్నారు. గుప్తనిధుల తవ్వకం నేపథ్యంలో మాటామాటా పెరిగి ఈ దాడి జరిగిందని స్థానికులు చెప్పున్నారు. పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సెక్టర్ 1- ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

ఐటిటి స్మార్ట్ సెంట్రల్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ టెలికాం సంస్థ 'వి' ఎంటర్‌ప్రైజెస్ విభాగం ఆధ్వర్యంలో ఐఓటి స్మార్ట్ సెంట్రల్‌ను ప్రారంభించినట్లు సంస్థ బిజినెస్ హెడ్ అమిత్ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని వి ఎంటర్‌ప్రైజెస్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం, స్వీయ సంరక్షణ, సాంకేతిక కారణాల సమస్యలను అధిగమించేందుకు స్మార్ట్ సెంట్రల్ ఉపయోగపడుతుందని తెలిపారు. రియల్ టైమ్ ప్రాతిపదికగా రిమోట్‌గా ఐఒటి ఆస్తులను నియంత్రించడానికి, పర్యవేక్షించ డానికి, స్మార్ట్ సెంట్రల్ కనెక్టివిటీ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఎప్పటికపుడు సమాచారం అందించడంలో కృషి చేస్తుందని తెలిపారు. విజయవాడలో మొదటిసారిగా ప్రారంభించారని త్వరలో అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నట్లు తెలిపారు.



సీతారామ కల్యాణోత్సవంలో పాల్గొన్న కళాశాల యాజమాన్యం

కెబిఎన్‌లో సీతారామ కల్యాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కెబిఎన్ కళాశాల ప్రాంగణంలోని శ్రీ దాసాంజనేయస్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారామ కల్యాణోత్సవం ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న విగ్రహ పునఃప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం మంటప దేవతా హోమాలు, మూలమంత్ర హోమాలు, చండీ హోమం, క్షీరాధివాసం, పంచగ వ్యాధి వాసం, శ్రీరామ శ్రీహనుమన్మహామంత్ర హవనం, ధాన్యాధివాసం తదితర కార్యక్ర మాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారామ కల్యాణం వైభవం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేష య్య, తూనికుంట్ల శ్రీనివాసు, సహాయ కార్యదర్శి జీవీ రామారావు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాధికారిని సన్మానిస్తున్న దృశ్యం

గ్రంథాలయాధికారికి అవార్డు

విజయవాడ : హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఎన్‌జిఒ ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సమాజ సేవ చేసిన వారిని గుర్తించి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సేవ చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందాయి. గ్రంథాలయ సంస్థ గ్రేడ్ వన్ ఆఫీసర్ రమాదేవికి బెస్ట్ సర్వీస్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్ప అరుణాచల నేషనల్ ఉమెన్ ప్రెసిడెంట్ డాక్టర్ అమ్మిరెడ్డి రజిని నేషనల్ చైర్మన్ రాజా పాల్గొన్నారు.

చైతన్య విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతు పేటలో గల చైతన్య పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్‌లో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ రెండో లెవెల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ గుత్తా ప్రదీప్ అన్నారు. 48 మంది విద్యార్థులు ఈ ఆల్ ఇండియా పోటీలలో సెలెక్ట్ అయ్యారని, వీరిలో నలుగురు విద్యార్థులు శశిప్రియ, వర్ష, రోహిత్ కుమార్, శాంకరి శ్రీ లాస్య నగదు బహుమతిని మిగిలిన వారు గోల్డ్ మెడల్స్‌ను మెరిట్ సర్టిఫికెట్స్‌ను సాధించార న్నారు. విద్యార్థులను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఈజీఎం, మురళీకృష్ణ, ఆర్ఐ వినోద్, డీన్ రవికుమార్ సి.బ్యాచ్ ఇన్‌ఛార్జ్, రామాంజ నేయులు, వైస్ ప్రిన్సిపల్ వరుణ్ పాల్గొన్నారు.

